|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహరి

( ఆధ్యాత్మిక-సామాజక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

18 జులై 2026 శనివారం

18 JULY 2026 SATURDAY

Spot Speed NEWS

టీ మీడియా (తెలుగు డిజిటల్) అనుబంధం | www.tmedia.net.in

సత్యం | సేవ | సంస్కారం | సమాజ శ్రేయస్సే మా ధ్యేయం | /TmediaNetIn | info@tmedia.net.in


## పుష్ప పల్లికీపై శ్రీ భూ సమేత మలయప్పస్వామివారి వైభవం



ఆణివార ఆస్థానం సంధర్భంగ శుక్రవారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు అత్యంత శోభాయమానంగా అలంకరించిన పుష్పపల్లికీపై తిరుమల పురవిధుల గుండా విహరిస్థూ భక్తులకు కనువిందు చేయస్తున్నారు.

- టీటీడీ ఉధ్యానవన విభాగం ఆధ్వర్యంలో పల్లికీ ముందువైపు శ్రీ మహావిష్ణువు, ఇరువైపులా, జయ విజయలు, మధ్యలో ద్వారక కృష్ణుడు, వెనుకువైపు శ్రీ ఆంజనేయస్వామివారి సెట్టింగులను ఏర్పాటు చేశారు.
- అదేవిధంగా రోజాలు, చామంతి, లిల్లి, మొలలు, మల్లి, కనకాంబరం, తామరపూలు, వ్నతీ తదితర 9 రకాల సంప్రదాయ పుష్పలు, 5 రకాల కట్ ఫ్లోవర్స్‌ను వినియోగించారు.
- వివిధ సంప్రదాయ పుష్పలు, కట్ ఫ్లోవర్స్‌తో విశిష్ఠ అలంకరణలు చేశారు.
- టీటీడీ ఈ.ఓ శ్రీ ముద్దాడ రవిచంద్ర, ఆడనపు ఈ.ఓ శ్రీ చి హెచ్ వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

## శుభదిన పంచాంగం

**తేదీ:** 18 జులై 2026, శనివారం

**తెలుగు మాసం:** ఆషాఢ మాసం

**పక్షం:** శుక్ల పక్షం

**తిథి:** పంచమి

**నక్షత్రం:** పుబ్బ (తర్యాత ఉత్తర)

**సూర్యోదయం:** 5:47 AM

**సూర్యాస్తమయం:** 6:45 PM

**రాహుకాలం:** ఉదయం 9:00 – 10:30

**యమగండం:** మధ్యాహ్నం 1:30 – 3:00

**గుళిక కాలం:** ఉదయం 6:00 – 7:30

## తెలివైన కుందేలు – గర్విష్టి సింహం



అనగనగా ఒక అడవిలో ఒక బలమైన సింహం ఉండేది. అది ప్రతిరోజూ ఎన్నో జంతువులను వేటాడేది. అన్ని జంతువులు భయంతో జీవించేవి.
ఒక రోజు జంతువులన్నీకలిసి సింహం దగ్గరకు వెళ్లి, "మహారాజా! మీరు ప్రతిరోజూ వేటాడకండి. మేమే రోజుకు ఒక జంతువును మీ వద్దకు పంపిస్తాం," అని చెప్పాయి.సింహం అంగీకరించింది.
ఒక రోజు కుందేలు వంతు వచ్చింది. అది కావాలనే ఆలస్యంగా వెళ్లింది. సింహం కోపంగా, "ఇంత ఆలస్యమా?" అని గద్దించింది.
కుందేలు భయపడినట్లు నటిస్తూ "మహారాజా! మరో సింహం నన్ను అడ్డుకుంది. అది తానే ఈ అడవికి రాజునని చెప్పింది," అంది.
సింహానికి కోపం వచ్చింది. "అది ఎక్కడ ఉంది?" అని అడిగింది.
కుందేలు దాన్ని ఒక బావి దగ్గరకు తీసువెళ్లింది. "అందులోనే ఉంది," అంది.
సింహం బావిలోకి చూసింది. నీటిలో తన ప్రతిబింబం కనిపించింది. దానిని మరో సింహమని భావించి గట్టిగా గద్దించింది. ప్రతిధ్వని వినిపించింది.
కోపంతో బావిలోకి దూకింది. బయటకు రాలేక చనిపోయింది.
అడవిలోని జంతువులన్నీ సంతోషంగా జీవించాయి.

**నీతి:** బలం కంటే తెలివి గొప్పది.

## వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త..



వర్షాకాలం పిల్లలకు ఎంతో ఇష్టమైన సీజన్ అయినప్పటికీ, ఇదే సమయంలో అనేక అంటువ్యాధుల ముప్పు కూడా పెరుగుతుంది. అధిక తేమ, నిల్వ నీరు, కలుషిత ఆహారం, కలుషిత తాగునీరు, ఎక్కువసేపు ఇంట్లో గడపడం వంటి కారణాల వల్ల వైరస్‌లు, బ్యాక్టీరియా, ఫంగస్‌లు, దోమలు వేగంగా వ్యాపిస్తాయి. ఫలితంగా వైరల్ జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, డయేరియా, డేంగ్యూ, చికున్‌గున్యా, కళ్ల కలిక (కంజంక్టివైటిస్), చర్మ వ్యాధులతో బాధపడే చిన్నారుల సంఖ్య వర్షాకాలంలో పెరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పిల్లల్లో రోగనిరోధక శక్తి పూర్తిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వారు ఇలాంటి ఇన్‌ఫెక్షన్లకు త్వరగా గురవుతుంటారు. పాఠశాలలు, డే కేర్ కేంద్రాలు, ఆట వస్తువులు, బహిరంగ ప్రదేశాల ద్వారా సూక్ష్మక్రిములు సులభంగా వ్యాపిస్తాయి. అందువల్ల వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, స్వచ్ఛమైన తాగునీరు, దోమల నియంత్రణ, వయస్సుకు తగిన టీకాలు వేయించుకోవడం ద్వారా చాలా వరకు వర్షాకాల వ్యాధులను నివారించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.